# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న దృశ్యం

• ధర్మసాగర్: పెద్దపెండ్యాలలోని డీపీఎస్ వరంగల్, సీబీఎస్ పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో స్వయం పరిపాలన సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై పాఠాలు బోధించినట్టు పాఠశాల చైర్మన్ రవికిరణ్ తెలిపారు. ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రెసిడెంట్ రాజిరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఇన్నారెడ్డి, పాఠశాల వైస్ ప్రెసిడెంట్ రాకేశ్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.